

భూ సర్వే ప్రక్రియ వేగవంతం : కలెక్టర్

ప్రజాశక్తి నెల్లూరు :సాగునీటి ప్రాజెక్టుకలకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, అలసత్వం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ ఎం హరి నారాయణన్, స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ తో కలసి జిల్లాలో మంజూరైన నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై సంబంధిత అధికారులతో సమావేశమై సమీక్షించి, భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. సోమశిల ప్రాజెక్ట్ ఎస్.ఈ వెంకట రమణా రెడ్డి, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్లు వేంకటేశ్వర రావు, సువర్ణమ్మ, సోమశిల, తెలుగు గంగ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

నేటి నుంచి 'జగనన్న సురక్ష'..!

ప్రతి ఇంటింటికీ ప్రభుత్వ పత్రాలు - నెలరోజులు కొనసాగింపు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్లోకి వెళ్లడానికి చర్యలు వేగవంతం చేసింది. ఇప్పటికే అనేక పథకాల ద్వార గ్రామ సచివాలయాలు, వాలంటీర్లతో ప్రజల్లోకి వెళుతోన్న ప్రభుత్వం నూతనంగా మరో కొత్త పథకానికి శ్రీకారం చుడుతోంది. నేటి నుంచి 'జగనన్న సురక్ష' పేరుతో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి వారికి రావాల్సిన అన్ని రకాల సర్టిఫికెట్లను అధికారులు, సచివాలయ సిబ్బంది ఇంటికే తెచ్చి ఇస్తారు. ఈ పథకాన్ని నేడు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తాడేపల్లి నుంచి ప్రారంబించనున్నారు. ఈనెల 23 నుంచి జూలై 23 వరకు నిరాటకంగా కొనసాగనుంది. అధికారులు అందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల వాతావరణం మొదలైంది. ఇప్పటికే గ్రామ సచివాలయాలు, వాలంటీర్లు ద్వార తమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళుతోంది. అనేక రకాల పథకాలు అమలు చేస్తుంది. ఇటీవల 'జగనన్నకు చెబుదాం ' కార్యక్రమాన్ని మొదలు పెట్టింది. పథకం పనితీరు ఎలా ఉన్నా ప్రభుత్వం ఖుషీ ఖుషీగా ఉంది. ప్రజలకు పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదు. అధికారుల వద్దకు వచ్చి అర్జీదారులు మొరపెట్టుకుంటు న్నారు.దానిని కింద స్థాయి అధికారులకు చేర్చితే పనిచే యకుండా, పని పూర్తి చేశామని రికార్డులు అధికారులకు పంపు తున్నారు. కొందరు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదు. ఆఫీసు చుట్టూ తిరుగుతూ కాలం గడుపుతున్నారు. నేడు జననన్న సురక్ష కార్యక్రమానికి సిఎం శ్రీకారం చుడు తున్నారు. తాడేపల్లిలో నుంచి లాంఛనీ యంగా ప్రారంబించను న్నారు. ఎంపిడిఒ, తహశీల్దార్ ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ప్రతి సచివాలయ పరిధిలో పర్యటిస్తారు. ఒక రోజు ఆఫీసు వర్క్, మరో రోజు ఫీల్డ్ వర్క్ చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వానికి దరఖాస్తుచేసుకొని ఇప్పటి వరకు అందని సర్టిఫికెట్లు అన్ని రికార్డు చేసుకుంటారు. ఆధార్ బ్యాంక్‌లింక్, ఆదాయం, కులం, జనన, మరణ, ఫ్యామిలీ మెంబర్, రైతు భరోసా కార్డు, ప్రభుత్వ పథకాలు అమలుతీరు, ఏయే పథకాలు వర్తిస్తున్నాయి. అనే విషయాలను పరిశీలిస్తారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పరిశీలించి, ఒక్క వారం తరువాత ఏవరి సర్టిపికెట్లు వారికి ఇంటికి తెచ్చి ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళిక తయారుచేశారు. తహశీల్దారులు, ఎంపిడిఒలు, నేతృత్వంలో అధికారులు ఇంటింటికి తిరగనున్నారు. కలెక్టర్ అదేశాల మేరకు డిఆర్‌డిఎ అధికారులు విధి, విధానాలు తయారు చేస్తున్నారు. ఈ కార్యక్రమం నెల రోజులు సాగనుంది.

స్వాధీనం చేసుకున్న బస్సులు

నాలుగు ట్రావెల్ బస్సులు స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు

రవాణా శాఖ అధికారులు చేపట్టిన ఆకస్మిక తనిఖీలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధ పన్నులు చెల్లించకుండా బెంగళూరు నుంచి విజయవాడకు తిరుగుతున్న నాలుగు ప్రయివేట్ ట్రావెల్స్ వాహనాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.గురువారం జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా త్రైమాసిక పనులు చెల్లించకుండా బెంగళూరు నుంచి విజయవాడ వెళ్తున్న నాలుగు ప్రయివేటు ట్రావెల్స్ వాహనాలను రవాణా శాఖ అధికారులు గుర్తించారు. సదరు వాహనాలపై వాహన తనిఖీ రసీదులు నమోదు చేసి నాలుగు వాహనాలను స్వాధీనపరచుకున్నారు ఈ తనిఖీలలో మోటార్ వాహన తనిఖీ అధికారులు బాలమురళీకష్ణ, గోపి నాయక్, రాంబాబు , సుందర్ రావు,కార్తీక్ పవన్, పూర్ణచంద్రరావు, స్వప్నిల్ రెడ్డి పాల్గొన్నారు.

రూ. 925 కోట్ల వ్యయంతో

పరిశ్రమలకు శంకుస్థాపన

ప్రజాశక్తి నెల్లూరు:సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండలంలోని సర్వేపల్లి పరిధిలో రు.610 కోట్ల లతో నిర్మించనున్న క్రిబ్కో బయో ఇథనాల్ ప్లాంట్ కు , ఎజూ. 315 కోట్లతో నిర్మిం చనున్న విశ్వ సముద్ర బయో ఇథనాల్ ప్లాంట్‌లకు గురువారం ముఖ్యమంత్రి తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. సర్వేపల్లిలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, కలెక్టర్ ఎం హరి నారాయణన్, శాసన మండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, క్రిబ్కో బయో ఇథనాల్ ప్లాంట్ డైరెక్టర్లు వి.ఎస్.ఆర్ ప్రసాద్, ఎం.ఆర్. శర్మ, విశ్వ సముద్ర బయో ఇథనాల్ ప్లాంట్ డైరెక్టర్ వేణుగోపాల్, పరిశ్రమల శాఖ జి.ఎం సుధాకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రాజు, తహశీల్దార్ కష్ణ, వెంకటాచలం మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని సర్వేపల్లి గ్రామంలో రు.610 కోట్ల లతో నిర్మించనున్న క్రిబ్కో బయో ఇథనాల్ ప్లాంట్ కు, రూ. 315 కోట్లతో నిర్మించనున్న విశ్వ సముద్ర బయో ఇథనాల్ ప్లాంట్ లకు వర్చువల్ విధానంలో సిఎం శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషదాయకమన్నారు. మొత్తం రు.925 కోట్ల లతో నిర్మించనున్న ఈ రెండు ప్లాంట్ల నిర్మాణాల వలన ఈ ప్రాంతానికి చెందిన సుమారు 1,050 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కలగడంతో పాటు ఈ ప్రాంతం మరింతగా అభివద్ధి చేదేందుకు వీలుకలు గుతుందని మంత్రి తెలిపారు. కష్ణపట్నంలోని జెన్ కో యూనిట్స్ నిర్మాణాలకు భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, జెన్ కో 3వ యునిట్ కు సంబంధించి భూములు ఇచ్చిన 200 కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించినట్లు మంత్రి తెలిపారు.ఈ ప్రాంతంలో ఉన్న పరిశ్రమలు మనది, మాది అనే భావన ఈ ప్రాంత ప్రజల్లో కలిగేలా సంబంధిత యాజమాన్యాలు నడుచుకోవాలని మంత్రి సూచించారు.

మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

30న విద్యుత్ భవన్ ముట్టడి

ప్రజాశక్తి-నెల్లూరు

బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం ప్రవేశపెట్టిన విద్యుత్తు సంస్కరణ బిల్లును వ్యతిరేకిస్తుంటే వైసిపి ప్రభుత్వం స్వాగతించడం సిగ్గు చేటని వామపక్ష నాయకులు విమర్శించారు. గురువారం నగరంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్యలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ షరతులకు తలొగ్గి విద్యుత్ ఛార్జీలు రాష్ట్ర ప్రభుత్వం పెంచడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 30న వామపక్షాల ఆధ్వర్యంలో విద్యుత్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. బిజెపి తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణ బిల్లును దేశంలోని అనేక రాష్ట్రాలు వ్యతిరేకించినా వైసిపి ప్రభుత్వం స్వాగతించి ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. ఈ నేపథ్యంలో నేటి నుండి ఈనెల 30 తేదీ వరకు అధికంగా వచ్చిన విద్యుత్ బిల్లులు ఉపసంహరణ చేసే వరకు దశల వారీగా పోరాటాలు చేయ నున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో లక్ష్మీ రెడ్డి, మాదాల వెంకటేశ్వర్లు, యానదయ్య, సయ్యద్ సిరాజ్,షానవాజ్, మున్నా, గౌస్ తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న సిపిఎం, సిపిఐ నాయకులు

'జగనన్న సురక్ష'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజా సమస్యలకు సంతప్తికర స్థాయిలో పరిష్కారం అందించడం, అర్హులందరికీ సంక్షేమ పథ కాలను అందించడమే ముఖ్య లక్ష్యంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుబంధంగా 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని ఈనెల 23 నుంచి నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ చెన్నుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమ అమలుకు సంబంధించిన వివరములను తెలిపారు. ఈ నెల 23 వ తేదీన సిఎం ప్రతిష్టాత్మకమకముగా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, 24 వ తేదీ నుంచి నగరపాలకసంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల వాలంటీర్లు తమకు సంభందించిన క్లస్టర్ నందు గల గహాలను సందర్శించి, కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. జులై 1 వ తేదీ నుంచి "జగనన్న సురక్ష" కార్యక్రమం ద్వారా అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరుతుందన్నారు. జగనన్న సురక్షలో భాగంగా వార్డు సచివాలయ పరిధిలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తామన్నారు.

వ్యవసాయ శాఖ సిబ్బందికి సూచనలు

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని ఓగూరు పలుకూరు రైతు భరోసా కేంద్రాలను కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకురాలు పి అనసూయ గురువారం సందర్శించారు. గ్రామ వ్యవసాయ సిబ్బందికి సూచనలు చేశారు. సమయపాలన పాటించాలని, పథకాల గురించి రైతులకు వివరించాలని పచ్చి రొట్టె విత్తనాలు సరైన సమయంలో అందజేయాలని సూచించారు. మట్టి పరీక్షలకు రైతుల మట్టి నమూనాలను సేకరిం చాలన్నారు. అర్హులైన లబ్ధిదారులు పిఎం కిసాన్ 14వ విడత డబ్బులు పొందడానికి తప్పనిసరిగా ఇకెవైసి చేయించు కోవాలన్నారు. కందుకూరు మండల వ్యవ సాయధికారి రాము ఉన్నారు.

సర్పంచ్‌కి ఎంఎల్‌ఎ పరామర్శ

ప్రజాశక్తి-కందుకూరు : కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు ను గురువారం ఎంఎల్ఎ మాను గుంట మహీధర్‌రెడ్డి పరామర్శించారు. ఈనెల 7వ తేదీన సర్పంచ్ మాధవరావు తండ్రి మరణించారు. దీంతో ఎంఎల్ఎ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరమని, ధైర్యంగా ఉండాలని, మనో నిబ్బరంతో ముందుకు సాగాలని సూచించారు. ఎంఎల్ఎ వెంట వైసిపి నాయకులు కొండూరి వసంతరావు, పబ్బిశెట్టి శివ ఉన్నారు.

గౌరవ వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి-కందుకూరు :హర్ దిల్ మే వైఎస్ఆర్ హమ్ సబ్ జగన్ కే సాత్ కార్యక్రమంలో భాగంగా గురువారం కందుకూరు పట్టణంలోని ఉప్పుచెరువు వద్దవున్న గఫూరియ మసీదులో హర్ దిల్ మే వైఎస్ఆర్ హం సబ్ జగన్ కె సాత్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యులు సంధాని బాష మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాము అన్నారు, ఇమామ్ మౌజన్ల గౌరవ వేతనం, మసీదుల్లో మౌలిక వసతుల కల్పనపై నివేదికను ఇచ్చామన్నారు. మసీదుల్లో ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనం ఇవ్వాలని వినతిపత్రాలు అందజేశారు. వైసిపి పట్టణ అధ్యక్షులు రఫీ ,రహీం, బాబు , యూసుఫ్,నసీర్,ఆసీఫ్,జాకీర్ పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

ప్రజాశక్త - కందుకూరు : టిడిపి మినీ మేనిఫెస్టోపై కందుకూరు పట్టణంలోని 1వ వార్డులో టిడిపి నేతలు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు దివి సౌభాగ్య ఆధ్వర్యంలో మహిళలు నాయకులు ఇంటింటికి తిరుగుతూ మేనిఫెస్టోలోని ప్రజలకు అంశాలపై అవగాహన కల్పించారు. టిడిపి అధికారంలోకి రాగానే, చంద్రబాబు నాయుడు చెప్పినట్టు పథకాల అమలు చేస్తారని తెలిపారు. నెల్లూరు పార్లమెంట్ మహిళా కమిటీ అధికార ప్రతినిధి బత్తిన ఆదెమ్మ, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ముచ్చు వేణు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పులి నాగరాజు, పట్టణ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, షేక్ మమోషా, కత్తి శ్రీను, ఏలూరు నాగేంద్రబాబు, మానికల శ్రీను, మానికల ఏడుకొండలు, రావి సరిత, కంసాని మయూరి, రసూల్ బి ఉన్నారు.

అర్హులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :జగనన్న గహ పథకంలో అధికార వైసిపి నేతలు ప్రదర్శిస్తున్న చేతివా టం వల్ల పేదల సొం త ఇంటి కల కాస్త కలగానే మిగిలిపోతోందని పలువురు లబ్ధి దారులు వాపోతున్నారు. మండలం మల్లికార్జున్నపురంలో జగ నన్న గహ ప థకం కింద సుమారుగా 250 ఇం టి నివేశన స్థలాలను అధి కారులు సిద్ధం చేశా రు. అధికారులు సిద్ధం చేసిన అర్హుల జాబితాను వైసిపి నేతలు పూర్తిగా పక్కన పెట్టి అనర్హులకు పంపిణీ చేశారని ఆరోపిస్తున్నారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జోక్యం చేసు కొని తమకు న్యాయం చేయాలని మల్లికార్జున పురం పేదలు విజ్ఞప్తి చేస్తున్నారు.

'జగనన్న సురక్ష'పై అవగాహన

ప్రజాశక్తి -రాపూరు :సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన పథకం జగనన్న సురక్షపై గురువారం కంబాలపల్లి, రాపూరు-2 సచివాలయంలో సచి వాలయం కన్వీనర్లు, గహ సారధులు, గ్రామ వలంటీర్లకు, రాపూరు మండలం బిఎల్‌ఒలు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. రాపూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ భూపతి జయమ్మ,వైకాపా నాయకులు ఏపూరు సుబ్బారెడ్డి బొమ్మిరెడ్డి వెంకట రమణారెడ్డి,బత్తిన సంజీవరెడ్డి, పంచా యతీ కార్యదర్శి ప్రభాకర్, చెల్లటూరు రమణారెడ్డి,ప్రసాద్ రెడ్డి ఉన్నారు.

అర్జీలకు పరిష్కారం చూపాలి : కలెక్టర్

నెల్లూరు : జగనన్న కు చెబుదాం కార్యక్రమంలో వచ్చే అర్జీలపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని కలెక్టర్ ఎం హరినారాయణన్ సూచించారు.గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జగనన్న కు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పై తీసుకున్న చర్యల గురించి జిల్లా అధికారులతో కలెక్టర్ హరినారాయణన్ సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖల్లో గత వారం వచ్చిన దరఖాస్తులు, వాటిపై అధికారులు స్పందించిన తీరు గురించి పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలలో జగనన్న కు చెబుదాం కార్యక్రమం అతి ముఖ్యమైనదన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించే క్రమంలో ఆయా సమస్యల మూలాల్లోకి వెళ్లి పరిశీలించాలన్నారు. ఇందుకు ప్రతి శాఖకు కేటాయించిన నోడల్ అధికారులు వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, డిఆర్‌ఓ వెంకటనారాయణమ్మ పలు శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఎం హరినారాయణన్

ఘర్షణపై కేసు నమోదు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ప్రజోపయోగం కోసం విడిచిపెట్టిన స్థలం అక్రమణను అడ్డుకొన్న ఘటనలో ఇరుగ్రూపుల మధ్య జరిగిన ఘర్షణ చోటు చేసుకొంది. ఈ ఘర్షణలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలా ఉన్నాయి.తోటపల్లి పంచాయతీ డక్కిలివారిపాలెం గ్రామానికి చెందిన సుమారు 50 అంకణాల పబ్లిక్ పర్పస్ స్థలాన్ని అదే గ్రామానికి చెందిన వైసిపికి చెందిన కొంత మంది ఆక్రమించుకొన్నారు. దీంతో గ్రామ పెద్దలు అడ్డు కొన్నా రు. ఈ నేపథ్యంలో ఆక్రమణదారులకు, గ్రామస్తులకు మధ్య ఘర్షణ జరిగిన పలువురు గాయపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎంఇఒలకు సన్మానం

ప్రజాశక్తి- వలేటివారిపాలెం : మండలంలో రెండో మండల విద్యాశాఖాధికారిగా ఎ మల్లికార్జున నూతనంగా విధుల్లో చేరారు. ఆయనను బహుజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు గురువారం కలిశారు. మండల విద్యాశాఖాధికారులైన రవికుమార్, మల్లి కార్జునను సన్మానించారు. బిటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లగుంట మోహన్‌రావు, రాష్ట్ర కార్యదర్శి సంగా మహేంద్ర, జిల్లా కౌన్సిలర్ మెండా వెంకట్రావు, డి వెంకటేశ్వర్లు, నూతలపాటి రమణయ్య, దేపూరి శివన్నారాయణ, శామ్యూల్, నాగరాజు ఉన్నారు.

కార్మికుని కుటుంబానికి పరిహారం

ప్రజాశక్తి-నెల్లూరు

కృష్ణపట్నం పోర్టులో జరిగిన ప్రమాదంలో కార్మికుడు (వెల్డర్) బి.విశ్వనాథ్ మృతి చెందాడు. మృత దేహానికి పోస్టుమార్టం నిర్వహించేందుకు జిజిహెచ్‌కి పోర్టు యాజమాన్యం తరలించింది. ఈ సమాచారం తెలుసుకున్న సిఐటియు జిల్లా కమిటీ నాయకులు మృతుని కుటుంబ సభ్యులకు పోర్టు యాజమాన్యం నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేసింది. సిఐటియు నాయకులతో శివ ఎంటర్ ప్రైజెస్, మారుతి నందన్ ప్రతినిధులు మాట్లాడి మృతుడి కుటుంబానికి నష్టపరిహారంగా రూ.5 లక్షల 50 వేలు అందజేసేందుకు అంగీకరించడంతోపాటు నష్టపరిహారం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ కష్ణపట్నం పోర్టులో ఉన్నటువంటి కార్మికులకు ఇఎస్ఐ, పి.ఎఫ్, ఇన్సూరెన్స్ లాంటివి లేకపోతే వారి కుటుంబాలు వీధిన పడతాయని, వెంటనే యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టివివి ప్రసాద్, కె. అజయ్ కుమార్, కష్ణపట్నం పోర్టు క్లస్టర్ అధ్యక్షులు కార్యదర్శులు గడ్డం అంకయ్య, గోగుల శ్రీనివాసులు, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని చిన్నచెరుకూరు, నరుకూరు, ముంగళదరువు, సౌత్ ఆము లూరు గ్రామాల్లో గురువారం రైతులకు వివిధ అంశాలపై శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. విఎఎలు నిరీషా, శివ, కుసు మ, కావేరిల పర్యవేక్షణలో, జిల్లా వనరుల కేంద్రంలో శిక్షణా తరగతులను నిర్వహించారు. ఏడిఎ జి. శ్రీనివాసు లు, ఎఒలు యు. గీతాకు మారి, శ్రీనివాస చక్రవర్తి, డి. శైలజ కుమారీలు శిక్షణ ఇచ్చారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి

పజాశక్తి-నెల్లూరు

విద్యుత్తు ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ సిపిఐ, ఏఐవైఎఫ్ నాయకులు కిరోసిన్ దీపాలతో వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. గురువారం నగరంలోని గాంధీబొమ్మ సెంటర్‌లో ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా మాట్లాడుతూ బిజెపి తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణ బిల్లు ను దేశంలోని అనేక రాష్ట్రాలు వ్యతిరేకిచ్చిన మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం స్వాగతించి ఆ సంస్కరణ బిల్లును ప్రజలపై భారాలు మోపడం దుర్మార్గమన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుషానవాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అజీజ్, అహ్మద్, గౌస్, సర్దార్, బాదుల్లా, ఫయోం, షాకీర్, రసూల్, లతీఫ్ అహ్మద్, యూసుఫ్, షారుఖ్, షాజహాన్ తదితరులు ఉన్నారు.

'ప్రకాశం' ఎన్‌సిసి క్యాడెట్లకు ప్రశంసలు

ప్రజాశక్తి-కందుకూరు

34 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సిసి ఆధ్వర్యంలో ఒంగోలులో జరిగిన 6వ వార్షిక శిక్షణ శిబిరంలో పాల్గొన్న ప్రకాశం ఎన్‌సిసి విద్యార్థులు ప్రశంసలు అందుకోవడం హర్షనీయమని ఆఫీసర్ హిమామ్ గురువారం పేర్కొన్నారు. కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య అభీష్టం మేరకు విద్యార్థులు కఠోర శ్రమకోర్చి క్రమశిక్షణతో వందలాది మంది ఎన్‌సిసి క్యాడెట్లలో ప్రకాశం విద్యార్థులు ప్రత్యేక అభినందనలు అందుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. 34 ఆంధ్రా బెటాలియన్ ఆఫీసర్లలో ఈ విద్యార్థులు ఆది నుంచి ప్రత్యేక స్థానాన్ని సాధించుకుంటున్నారని హిమమ్ వెల్లడించారు. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ బెటాలియన్ ఆఫీసర్ స్థాయి వ్యక్తులు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ప్రస్తావనలో బాలికల కాడెట్ల పేర్లు ఉచ్చరించి ప్రశంసించడం ఎన్‌సిసిలో కూడా తమ విద్యార్థుల సత్తాకు నిదర్శన మన్నారు. రైఫిల్ షూటింగ్‌లో కళ్యాణి అనే విద్యార్థి అత్యుత్తమ నేపుణ్యత ప్రదర్శిం చారని కాలేజీ శాశ్వత ఎన్‌సిసి పర్యవేక్షకుడు, అకడమిక్ ఇన్‌ఛార్జి ఎస్‌ఎం మీరావలి పేర్కొన్నారు. మెకానికల్ బ్రాంచ్ టి.కాశయ్య రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో జరిగిన శిక్షణలో సికింద్రాబాద్ సెలక్షన్ బోర్డు కు క్లాస్ ఆఫీసరుగా (లెఫ్ట్ నెంట్) ఎంపికయ్యారని ఆయన వెల్లడించారు. ఎన్‌సిసి ఆఫీసరు హిమామ్ ప్రత్యేక కషి,కరస్పాండెంట్ కంచర్ల రామయ్య లక్ష్యాలు ఎన్‌సిసి క్యాడెట్లు జాతీయస్థాయి ట్రెక్కింగ్ కు కేరళ, ఒడిశ్శాలకు ఇద్దరు విద్యార్థులు ఎంపికైన కాలేజీ ప్రతిష్టను పెంచారని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్ వెల్లడించారు.

ప్రకాశం ఎన్‌సిసి క్యాడెట్లు

భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై

అసెంబ్లీలో చర్చకు పెడతా..!

ఎంఎల్‌ఎ 'మానుగుంట' హామీ

ప్రజాశక్తి-కందుకూరు : భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చర్చకు పెడతానని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి హామీనిచ్చారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కాకుండా పెండింగ్ లో ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్ కోరారు. సంక్షేమ బోర్డు రద్దు చేయడం వల్ల కార్మికులకు రావాల్సిన హక్కులు ఆగి పోయాయని, దీని వల్ల భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తిరిగి సంక్షేమ బోర్డు పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరారు.స్పందించిన ఎంఎల్ఎ అసెంబ్లీ సమావేశంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై మాట్లాడి చర్చకు పెడతానని హామీనిచ్చారు. కందుకూరులో అడ్డా ఏర్పాటుకు కషి చేస్తానని ఆయన తెలిపారు. సిఐటియు జిల్లా నాయకులు జి వెంకటేశ్వర్లు, ఎస్ఎ గౌస్ జివిబి కుమార్,గుడ్లూరు మండల కార్యదర్శి కొట్టే వెంకయ్య, ఉలవపాడు మండల కార్యదర్శి సయ్యద్ గౌస్ భాషా, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఆదాము, కార్యదర్శి వెంకటేశ్వరు పాల్గొన్నారు .కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలోనూ వినతి పత్రం సమర్పించారు.

ఎంఎల్‌ఎకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అప్పుల ఊబిలో రాష్ట్రం : సిపిఐ

ప్రజాశక్తి-కందుకూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ జాతీయ నాయకులు రావుల వెంకయ్య విమర్శలు గుప్పించారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 10 లక్షల కోట్లపైనే అప్పు ఉందని తెలిపారు. ఇన్ని లక్షల కోట్ల రూపాయలు అప్పు తీసుకొచ్చినా రాష్ట్రంలో అభివద్ధి ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు రాష్ట్రానికి జీవనాడి అయినా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేశారా.. ప్రాజెక్టు పునరావాస ప్రజలకు ప్రయోజనాలు చేకూర్చారా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రం చేస్తున్న అప్పుల వల్ల ప్రజలు జీవితాలు ప్రమాదంలో పడతాయని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి తగిన సమయంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి మాల కొండయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, ఏఐటీయూసీ కార్యదర్శి వై ఆనందమోహన్, ఏఐవైఎఫ్ కార్యదర్శి చంద్రమోహన్ ఉన్నారు.

ఎపిఎఫ్‌సెట్‌లో

శ్రీచైతన్య విద్యార్థికి ఉత్తమ ర్యాంకు

ప్రజాశక్తి -కావలి : కావలి పాతూరు శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి పి.విష్ణుసూర్యప్రకాష్ ఇంటర్ పరీక్షల్లో 971 మార్కులు సాధించారు.ఎపిఎఫ్ సెట్ బైబిసి 2023లో జరిగిన పరీక్షల్లో విష్ణు సూర్య ప్రకాష్ 2219 ర్యాంకు సాధించారు.ఈ సందర్భంగా ఆ విద్యార్థిని కావలి ఎంఎల్ఎ రామి రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గురువారం తన నివాసం లో సన్మానించారు. పి.అహ్మద్ ఖాన్ 4270, పటాన్ అఫ్రిజ్ ఖాన్ 7740 ర్యాంకులు సాధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టీ.వీ. లుకోదర్ కరస్పాండెంట్ ఎస్. వెంకయ్య, కళాశాల డైరెక్టర్ పీ పీ వీఎస్ ప్రసాద్, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న ఎంఎల్‌ఎ ప్రతాప్‌కుమార్‌రెడ్డి

పాఠశాలలో పరిశీలన

ప్రజాశక్తి -గుడ్లూరు : పోట్లూరు పాఠశాల ఆవరణంలో నిర్మిస్తున్న వంటగది స్థలాన్ని ఎంఇఒ గోవర్ధన్ గురువారం పరిశీలించారు. నాడు నేడు పథకం కింద మంజూరైన నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాలలో రికార్డులు తనిఖీ చేశారు. పిల్లల హాజరు శాతం పెంచాలని ఎంఇఒ ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో ఎఇ వేణుగోపాల్ ఉన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ సి.లక్ష్మీనరసారెడ్డి.

నేటి నుంచి రక్తకేంద్రంలో డిజిటల్ సేవలు

ప్రజాశక్తి-కావలి: 'సేఫ్ (ట్రాన్స్)' సాఫ్ట్ వేర్ ఆవిష్కరణ కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం పురోగతిలో అద్భుతమైన మైలురాయి అని డాక్టర్ జిఐవాడ రవికుమార్ పేర్కొన్నారు. గురువారం కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో "స్లైడ్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రయివేట్ లిమిటెడ్" వారిచే " ఇంటాస్ ఫౌండేషన్" వారి సహకారంతో "సేఫ్ (ట్రాన్స్)" అనే సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ, డాక్టర్ సి.లక్ష్మీనరసారెడ్డి, కనమర్లపూడి కోటేశ్వరరావు, మాగుంట పార్వతమ్మ, శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, మన్నెమాల గోవిందరెడ్డి తదితర పెద్దల దాతృత్వంతో కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం ప్రారంభమైందన్నారు. అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తూ, గత సంవత్సరం జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి.చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక దాతల సహకారంతో కాంపొనెంట్, ల్యాబ్‌ను ఏర్పరిచామన్నారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన సాఫ్ట్ వేర్ కారణంగా సురక్షితమైన, అత్యంత నాణ్యమైన సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. స్లైడ్స్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ కు చెందిన సాంకేతిక నిపుణులు గోను సురేష్ మాట్లాడుతూ, ఆధునిక వైద్య రంగంలో రక్తమార్పిడి ప్రతిరోజూ లెక్కలేనంత మంది ప్రాణాలను కాపాడుతోందని, రోగుల ఆరోగ్యరక్షణలో కీలకపాత్ర వహిస్తోందన్నారు. సురక్షిత రక్తమార్పిడికి తమ సాఫ్ట్ వేర్ భరోసా ఇస్తుందన్నారు. దాత నుండి రక్తసేకరణ తో ప్రారంభమై, అవసరమైన వారికి రక్తం అందజేసే వరకు రక్తం క్రాస్ మ్యాచ్ పరీక్షలు, కాలపరిమితి, సురక్షితంగా నిలువ ఉంచడం తదితర అంశాలపై అవసరమైన సూచనలిచ్చారు. నాణ్యమైన రక్తం రోగులకు అందేవిధంగా పనిచేస్తుందని, మానవ తప్పిదాలను నిరోధిస్తుందన్నారు. గత వారం రోజులుగా కావలి రక్తకేంద్రం సిబ్బందికి సాఫ్ట్ వేర్ శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. కావలి రెడ్ క్రాస్ చైర్పర్సన్ రవి ప్రకాష్ మాట్లాడుతూ, లక్షల విలువచేసే సాఫ్ట్ వేర్‌కు ఆర్థిక సహకారం(కార్పొరేట్, సామాజిక బాధ్యతనిధులు)అందజేసిన ఇంటాస్ ఫౌండేషన్ వారికి, సకాలంలో సలహాలు ఇచ్చిన నెల్లూరు రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ అజయ్ బాబు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యశోవర్ధన్‌లకు కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సాఫ్ట్ వేర్ శిక్షణ ఇచ్చిన (స్లైడ్స్) సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సాంకేతిక నిపుణులు సురేష్ బాబు రక్తపరీక్షల పర్యవేక్షకులు రాజశేఖర్ లను సత్కరించారు.కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు ప్రసన్నాంజనేయులు, కలికి శ్రీహరిరెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, కలికి సాయి పవన్ రెడ్డి, డాక్టర్ కష్ణారావు, డాక్టర్ రేవంత్, బిఎస్ ప్రసాద్, రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు బీమా చెల్లించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీమాను రైతులకు వెంటనే వర్తింప చేయాలని ఎపి రైతు నాయకులు కాకు వెంకటయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్లో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా చేయూతనిచ్చిందని ఆయన అన్నారు. మెట్ట ప్రాంత రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పంట పండించేందుకు పెరిగిన పెట్టుబడి కౌలు ధరలను దష్టిలో పెట్టుకొని ఎకరాకు 52 వేలు బీమా చెల్లించాలని కోరారు. పసుపు రైతులు తమ పంటను పూర్తిగా అమ్ముకుంటున్న ఇప్పటికీ వరకు పంట బీమా పడకపోవడం బాధాకరమన్నారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి శ్రద్ధ తీసుకొని పసుపు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం అభినందిస్తున్నామన్నారు. అదేవిధంగా మంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పసుపు రైతుల ఖాతాల్లో 52 వేలు బీమ పడేలా కషి చేయాలన్నారు. పసుపు కొనుగోలు కేంద్రంలో 6850 పసుపును కొనుగోలు చేశారని ఆధార రైతులకు పెరిగిన పెట్టుబడి కారణంగా గిట్టుబాటు లేదని రాష్ట్ర ప్రభుత్వం రూ.15వేలు చెల్లించాలా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కషి చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా పంటను కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయ, సిపిఎం మండల కార్యదర్శి ఫరీద్దీన్ బాషా, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

పేరంటాలమ్మ పొంగళ్లు

ప్రజాశక్తి-ఉదయగిరి: గన్నేపల్లి పంచాయతీలో వెలిసి ఉన్న అడివి పేరంటాలకు మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ల ను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని పేరంటాలమ్మ నగర్, గడ్డంవారిపల్లి, జెట్టివారిపల్లి, కొట్టాలపల్లి, మిట్టపల్లి, బీసీ కాలనీ, సర్వరాబాదు మహిళలు పెద్ద ఎత్తున దేవస్థానం ప్రాంగణంలో పొంగళ్ళు పొంగించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం పేరంటాల అమ్మ సేవా ట్రస్ట్ శాశ్వత అన్నదాన కమిటీ సభ్యులు అందజేసిన మహా ప్రసాదములు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అందజేశారు.కార్యక్రమంలో పేరంటాలమ్మ సేవా ట్రస్ట్ శాశ్వత అన్నదాన కమిటీ సభ్యులు కల్లూరి చిన్న తిరుపతయ్య, తూమాటి కష్ణ, గ్రామ సర్పంచ్ నెల్లూరి వెంకటస్వామి నాయుడు, తోమాటి నరసింహారావు, కల్లూరి పెద్ద తిరుపతయ్య, చైర్మన్ మేడేపల్లి శ్రీనివాసులు, గడ్డం శ్రీనివాసులు, దారపునేని మధుసూదన్ రావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చిల్లచెట్లతో పొంచి ఉన్న ప్రమాదాలు..

స్పందించని అధికారులు

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలంలోని ఇసుకపల్లి నుంచి గండిపాలెంకు వెళ్లే రోడ్డుకు ఇరువైపుల చిల్ల చెట్లు ఏపుగా పెరిగి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నాయి. దీంతో వాహన దారులు అవస్థలు పడుతున్నారు. చెట్లు దట్టంగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు దారిచ్చే సమయంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రాత్రి వేళల్లో వాహనాలు సరిగ్గా కనిపించక రోడ్డు అంచులు తెలియక ద్విచక్ర వాహనాలు చోదకులకు చిల్లమండలు గీసుకుపోతున్నాయి. వ్యవసాయ పనులకు ట్రాక్టర్లు, టక్కులపై పనులకు వెళుతున్న సమయంలో ముళ్లు గీసుకుంటున్నాయని కూలీలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

త్వరగా సొంత ఇంటిని నిర్మించుకోండి..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ వైఎస్సార్ జగనన్న కాలనీలో స్థలాలు మంజూరు చేయడం జరిగిందే. ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం అందజేస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు సొంత ఇంటి పనులు వేగవంతం చేసుకోవాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని కార్యాలయంలో వైఎస్సార్ కాలనీ ఇళ్ల స్థలాలు మంజూరైన పలువురు పొదుపు మహిళలకు ప్రభుత్వం నిర్ణయం మేరకు 35వేల రూపాయలు బ్యాంకు రుణాలు ఇల్లు కట్టుకునేందుకు పొదుపు మహిళలకు ప్రోత్సాహకంగా అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు, మెప్మా ఐబి అంకయ్య, సిఓ మాధవి, గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్లు డాక్టర్ శ్రవణ్ కుమార్, మల్లారెడ్డి ఆనందరెడ్డి, సచివాలయ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, షేక్ సర్దార్ జమీర్, వినయ్ కుమార్ రెడ్డి,వెంకటరమణ, మెప్మా సిబ్బంది సుష్మ తదితరులు పాల్గొన్నారు.

సోము వీర్రాజు..నోరు అదుపులో పెట్టుకోవాలి

ప్రజాశక్తి-కావలి: నా ఇల్లు ప్రభుత్వ స్థలంలో నిర్మించి ఉంటే నేను నా ఇంటిని అడ్డంగా పగులగొడతా!నా ఇల్లు ప్రభుత్వస్థలం లో ఉందని నీవు నిరూపించలేక పోతే నాకు సారీ చెబుతావానీకు ఇదే నా సవాల్‌లి..అంటూ కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాపకుమార్ రెడ్డి సవాల్ విసిరారు. గురువారం అయన నివాసం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్యాకేజీ తీసుకొని ప్రెస్ మీట్ లు నిర్వహి ంచడం మాకు చేతకాదు.రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో ఉండి ఎవరు ఏది చెప్తే అది విని విచక్షణ లేకుండా మాట్లాడడం కరెక్ట్ కాదు. అన్నారు.అసలు మోడీ ఎవరో నాకు తెలియదు.తొమ్మిదేళ్ల పరిపాలనలో మోడీ ఏం చేశారో చెప్పాలంటు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వచ్చే లావాదేవీలనే రాష్ట్రాలకు పంచుతారని, పంచిన సొమ్మును రాష్ట్ర ముఖ్యమంత్రి వారి పథకాలు ద్వారా ప్రజలకు అందజేస్తారని తెలిపారు అందుకే బిజెపిని కర్ణాటకలో ప్రజలు తరిమికొట్టారన్నారు. ఆంధ్రాలో కూడా ఇదే రిపీట్ అవుద్ది అని హెచ్చరించారు. సమావేశంలో వైసీపీ నాయకులు మద్దిబోయిన వీరరఘు, కుందుర్తి శ్రీనివాసులు, కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ రామిరెడ్డి

గందరగోళంలో వైసిపి క్యాడర్..?

ప్రజాశక్తి-అల్లూరు

వైసిపిలో రెండు దఫాలుగా విజయం సాధించిన రామి రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి వెన్నుపోటు రాజకీయం మొదలైందని నియోజకవర్గంలో ప్రజలు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా విజయం సాధించాలని ప్రతిపక్షాలపై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ తన దైన శైలిలో బహిరంగ విమర్శలు గుప్పిస్తున్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు సొంత పార్టీలో కుమ్ములాటలపై పెదవి విప్పపోవడంతో ఆ అంతరంగ విషయమేమిటో బయట పెట్టాలని పలువురు కోరుతున్నారు. సొంత పార్టీలో ఆయన పెంచి పోషించిన ఆత్మ వెన్నుపోటు రాజకీయలకు తెరలేపి ఆద్యం పోస్తున్నా ఎమ్మెల్యే మౌనం వెనక దాగి ఉన్న అర్థం ఏమిటో తెలియడం లేదని అంటున్నారు. రామిరెడ్డి ఓటమే నా ప్రధాన ధ్యేయమని అతని అనుచరులతో వ్యాఖ్యానించినట్లు ప్రజలు గుసగుసలాడుతున్నారు. భూ దందాలలో కోట్లకు పడగలెత్తిన అతని పై నియోజకవర్గంలో తీవ్ర స్థాయిలో ఆ పార్టీ నేతలే బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రధానంగా అధికారాన్ని అడ్డం పెట్టుకొని చెరువులు, పంచాయతీ గుంతలు, గ్రావెల్ దందా, భూఆక్రమణలలో నెంబర్ 1 స్థానంలో నిలిచి అంతా దోచుకోవడం జరిగింది. అతడి హవా ప్రభుత్వ కార్యాలయాల్లో కొనసాగుతుందని తెలుపుతున్నారు. ఎమ్మెల్యే చెప్పినా చేయని అధికారులు అతని ఫోన్‌తో అంతా చక్కదిద్దుకుంటున్నట్లు పూర్తి సమాచారం. బాధిత ప్రజలు కష్టం వచ్చి స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసే క్రమంలో అతగాడు చెప్తేనే ఎఫ్ఐఆర్ లేదంటే ఫిర్యాదుదారులపై కొందరు బహిరంగ దాష్టికమని బాధితులు భీతిల్లుతున్నారు. అనతి కాలంలోనే ఆ నేత కోట్ల రూపాయలకు పడగలెత్తి అధికార పార్టీని అడ్డం పెట్టుకుని అందిన కాడికి దోచుకోవడం జరిగింది. అతగాడి ఆస్తులపై సిబిసిఐడి విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు. ఇందులో ప్రధాన మతలబు ఏమిటంటే అధికార పార్టీ నేతలు ఛీ కొట్టి దూరం పెట్టినా ఆస్తులను కాపాడుకునేందుకు ఆ నేత విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని అనేకమంది వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యేను గద్దెదించేందుకు కంకణం కట్టుకొని విస్తత ప్రచారం సాగిస్తున్నారని అనేకమంది తెలుపుతున్నారు. ఇటీవల ఆ వ్యక్తి ఓ కార్యక్రమానికి విచ్చేయగా మండలానికి చెందిన వైసిపి నేతలంతా ఆయనకు నీరాజనాలు పలకడంతో కావలి ఎమ్మెల్యేకి గడ్డుకాలం ఏర్పడిందని స్వయాన ఆ పార్టీ నేతలే విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. గతంలో వెన్నుపోటు రాజకీయంపై అలాగే ప్రతిపక్షాలపై విరుచుకుపడే ఎమ్మెల్యే సొంత పార్టీలో కుమ్ములాటపై పెదవి విప్పాలని కోరుతున్నారు.

'జగనన్న సురక్ష'పై శ్రద్ధ చూపాలి

మాట్లాడుతున్న డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు

ప్రజాశక్తి-కొడవలూరు

జగనన్న సురక్షపై వలంటీర్లు, గహ సారధులు, సచివాలయ కన్వీనర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు సూచించారు. నార్తురాజుపాలెంలోని విసిఆర్ లేఅవుట్లో వలంటీర్లు, గహ సారధులు, సచివాలయ కన్వీనర్‌తో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సకల సమస్యల పరిష్కార వేదికగా 'జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టారు. కార్యక్రమం ద్వారా అపరిష్కృతంగా ఉన్న ప్రతి సమస్యనూ పరిష్కరించాలని ముఖ్యమంత్రి సంకల్పించారని తెలిపారు. ఇందులో వలంటీర్లు. గహ సారధులు, సచివాలయ కన్వీనర్ పాత్ర కీలకమన్నారు. కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికీ వెళ్లి జనన, మరణ, ఆదాయ, కుల ధవీకరణలు, రేషన్ కార్డు, కరెంటు బిల్లులో పేరు మార్పు, సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించాల్సి ఉంటుందన్నారు. అర్హులైనప్పటికీ అందని వారిని గుర్తిస్తే వారికి వెంటనే మంజూరు చేసేలా ఈ బహత్తర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. జులై అంతా కొనసాగే ఈ కార్యక్రమం ద్వారా అర్హత ఉంటే సంబంధిత పథకం లేదా సర్టిఫికెట్ అందేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు.కార్యక్రమానికి అత్యున్నత ప్రాముఖ్యత ఉన్నందున ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంటిలోని వారు ఏయే పథకాలకు అర్హులో అవి అందించేలా చూడాలని కోరారు. సమావేశంలో ఎంపీడీఓ పి. సుబ్రహ్మణ్యం, సర్పంచ్ బి.సుప్రజా, సచివాలయ కన్వీనర్ గంగపట్నం జనార్దన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జి.జాలయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి

మర్రిపాడు

మండలంలోని అల్లంపాడు, బీమవరం సచివాలయాల్లో జగనన్న సురక్షపథకం పై మండల జెసిఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు జగనన్న సురక్ష కార్యక్రమం గురించి ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి వారి అవసరమైన సమస్యలను గుర్తించి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు లేక కొంతమంది అర్హత పొందలేక పోతున్నారన్నారు. అన్ని రకాల ధ్రువపత్రాలు,ప్రభుత్వ సేవలు అందించడానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో సచివాలయ కన్వీనర్ మౌలాలి, గహ సారధులు, పంచాయతీ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపిలోకి పలువురు చేరిక

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

మండలంలోని ఇసుక పాలెం పంచాయతీకి చెందిన సీనియర్ నాయకులు, మాజీ టీడీపీ బుచ్చి మండల అధ్యక్షులు, మాజీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కావలి వెంకటేశ్వర్లు వారి అనుచరులతో దాదాపు 50 మంది టిడిపి కార్యకర్తలు, నాయకులు, కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం వైసిపి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన టిడిపి నాయకులను కార్యకర్తలను సాధారణంగా ఆహ్వానించి వైసిపి కండువాలు కప్పి కొత్త పాత లేకుండా ప్రతి ఒక్కరికి గౌరవం, వైసిపి ఎప్పుడు గుర్తుపెట్టుకొని ఉంటుం దన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి, తదితరులు

ప్రతి ఒక్కరూ బస్టాండ్ ప్రారంభానికి హాజరు కావాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రంగా ఎంజిఆర్ ఫౌండేషన్ సొంత నిధులతో నిర్మించిన ఎంజిఆర్ మున్సిపల్ బస్టాండ్ ప్రారంభోత్సవానికి ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ప్రజా ప్రతినిధులతో ప్రజాప్రతినిధులతో కలిసి బస్టాండ్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రంలో ఎంజిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.4.50 కోట్ల నిధులతో నిర్మించిన మున్సిపల్ బస్టాండ్ ప్రారంభోత్సవం ఈ నెల 23న శుక్రవారం జరగనున్నట్లు వివరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఐదుగురు రాష్ట్ర మంత్రులు, నలుగురు ఎమ్మెల్సీలు, ఇద్దరు ఎంపిలు, జిల్లాలోని ఎమ్మెల్యేలు, మంత్రులు, ఉప ఎన్నికల సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గానికి వచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ హాజరుకానున్నారని వివరించారు. ఉపముఖ్యమంత్రివర్యులు షేక్ అంజాద్ బాషా, కె.నారాయణస్వామి, రాష్ట్రవ్యవసాయశాఖ మాత్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, రోడ్డు రవాణాశాఖ మాత్యులు విశ్వరూప్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తదితరులు హాజరుకానున్నట్లు వివరించారు. ఆత్మకూరు నియోజకవర్గానికి అవసరమైన మౌలిక సదుపాయలు ఇప్పటికే ఆయా మంత్రుల దష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ ఆత్మకూరు నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్న పరిశ్రమ గురించి ప్రకటన చేసే అవకాశముందని వివరించారు. ఆత్మకూరు నియోజకవర్గం కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం నిర్మించిన ఈ బస్టాండ్ ప్రారంభోత్సవానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరారు. మున్సిపల్ చైర్పర్సన్ వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్లు డాక్టర్ శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్ ,, వైసిపి పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, జె సి ఎస్ కన్వీ నర్ డాక్టర్ ఆదిశేషయ్య, సిండికేట్ ఫార్మర్ సోసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్ రెడ్డి, ఐవి. రమణారెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి , కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు,పాల్గొన్నారు.

పర్మినెంటు చేయాలని వినతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: గత కొన్నేళ్లుగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు , ఫార్మసిస్ట్‌లను రెగ్యులరైజేషన్ కాంట్రాక్ట్ ఉద్యోగులు ప్రభుత్వ సలహాదారులు రామకృష్ణారెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజినీలకు గురువారం వినతి పత్రం అందజేశారు. కాంట్రాక్టు ఉద్యోగుల సంఘంలోని ఆత్మకూరు చెందిన పలువురు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులతో కలిసి అమరావతిలో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకష్ణారెడ్డికి వినతి అందజేసి జీఓ నెంబర్ 60, 63లో నియమించబడిన రెగ్యులర్ ఉద్యోగుల ప్రక్రియలో భాగంగా తమకు అవకాశం కల్పించాలని కటాఫ్ డేట్లు కొంత సవరిస్తే అవకాశం తమకు లభిస్తుందని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. అదే క్రమంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజిని ఆమె చాంబర్లో కలిసి బొకే అందజేసి వినతిపత్రం ఆమెకు సమర్పించారు. సానుకూలంగా స్పందించిన వారి ఇరువురు ముఖ్యమంత్రి దష్టికి తీసుకువెళ్తామని తెలిపినట్లు కాంట్రాక్టు ఉద్యోగులు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు పి.హరి, ఎస్‌డి రసూల్ బాషా, పవన్ కుమార్, పి చంద్రమౌళితోపాటు పలు ఇతర జిల్లాల ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మాసిస్టులు, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

సజ్జల రామకృష్ణతో మాట్లాడుతున్న దృశ్యం

విరాళం అందజేస్తున్న దాత

అంత్యక్రియలకు విరాళం అందజేత

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణం పరిసర ప్రాంతమైన ముసునూరు వినాయకకాలనీలో పుట్టుకతోనే వికలాంగుడిగా జన్మించిన శ్రీను అకాలమరణం చెందాడు. శ్రీను అంత్యక్రియల నిమిత్తం సంయుక్త సేవా సంస్థ సభ్యులు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా రూ.5వేలు అందజేశారు. సందర్భంగా సంయుక్త సేవాసంస్థవ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ శ్రీను అకాలమరణం చెందిన వెంటనే మృతుని కుటుంబ సభ్యులకు సంయుక్త సేవా సంస్థకు తెలిపారని చెప్పారు.సంస్థ సభ్యులు స్పందించి రూ.5వేలు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రతి నెలా వారికి అవసరమైన నిత్యావసర వస్తువులు బియ్యం, నగదు అందజేస్తున్నామని తెలిపారు.

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S.No.201/2020.
బిట్వీన్
కడియాల సుధాకర్‌రావు ....వాది.
వర్సెస్
దొడ్డంరెడ్డి మాలకొండారెడ్డి ... ప్రతివాది
To
దొడ్డంరెడ్డి మాలకొండా రెడ్డి,
S/o సుబ్బరామిరెడ్డి, హిందూ, వయస్సు 53 సంవత్సరములు, ప్రైవేటు కాంట్రాక్టర్, సాయిబాబా టెంపుల్ స్ట్రీట్, వినాయక నగర్, వింజమూరు, SPSR నెల్లూరు జిల్లా 524 228.
పై నెంబర్ దావాలో వాది మీ మీద రికవరీ ఆఫ్ మనీ కోసం దావా దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో మీకు ఎన్ని మార్లు సమన్లు పంపిన సదరు సమన్లు తీసుకోనక కాలయాపన చేయుచున్నారు అని శ్రీ కోర్టు వారు భావించి సదరు నోటీసు ఈ ప్రకటన ద్వారా జారి అగుటకు ఉత్తర్వులు జారీచేసి యున్నారు. కావున మీకు పై నెంబర్ గల దావాలో ఎటువంటి ఆక్షేపణలు ఉన్న ఎడల ది.27-07-2023 ఉదయం 10.30 నిమిషాలకు పై కోర్ట్ వారి ఎదుట మీరు గాని మీ తరపున న్యాయవాది గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనవలసినది. లేని యేడల మీ పరోక్షమున దావా విచారించి తీర్మనింప బడునని తెలియపరచడం అయినది.
(కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు)
హియరింగ్ తేది : 27-07-2023.
ఇట్లు
శ్రీకాంత్ ఠాకూర్, రామకృష్ణ ఠాకూర్, యం.అశోక్ కుమార్, ఆర్.మోహనరాణి, రామకృష్ణ, యం., కే.నవీన్, న్యాయవాదులు,
C/o. THAKUR'S OFFICE, చీరాల.

పాఠశాలల్లో ఎంఇఒ తనిఖీ

ప్రజాశక్తి-ఉదయగిరి : దుర్గంపల్లి, గంగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాధికారి(1) షేక్ మస్తాన్ వలి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల విద్యార్థిని విద్యార్థుల పాఠన అభ్యాసన సామర్థ్యాలను నైపుణ్యాలను పరిశీలిం చారు. ఉపాధ్యాయ విద్యార్థుల ఆయా మధ్యాహ్న భోజన కార్మికుల హాజరు పట్టికను పరిశీలిం చారు. గంగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం రుచి చూసి భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల లలో రెండో విడతలో జరుగుతున్న మనబడి నాడు నేడు పనులను పరిశీలించారు. అదనపు గదుల నిర్మాణం తప్ప మిగిలిన పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేయాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలను సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ జాఫర్ అహ్మద్ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

సచివాలయంలో ఎంపిడిఒ తనిఖీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: మండలంలోని మహిమలూరు గ్రామ సచివాల యాన్ని మండల పరిషత్ అభివద్ధి అధికారి ఐజాక్ ప్రవీణ్ గురువారం తనిఖీ చేశారు, ఈ సందర్భంగా సచివాలయంలో రిజిస్టర్లు తనిఖీ చేశారు. తదుపరి సచివాల యంలో సర్వీసులు, ఆధార్ సర్వీసులు ఎక్కువగా చేయవలెనని గహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

భోజనం, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ కామ్రేడ్ సుందర మూర్తి కుమారుడు ఎస్.విజయ కుమార్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు.వారి జ్ఞాపకార్థంగా గురువారం బిఎంఆర్ యువసేన సమీఉల్లా ,ముతాహర్ ఆధ్వర్యంలో విజయ్ కుమార్, కుమారులు సంతోష్ , ప్రద్యుష్ లు భోజనం, పళ్ళు .రొట్టెలు ముంగమూరు రోడ్డు జాతీయ రహదారి పక్కన ఉన్న భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో పేదలకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో విశ్వనాథ రావుపేట వార్డు మెంబర్ బొంత సుధీర్, సుజిత్ మిశ్రా, ఆదరణ కేంద్రంలోని సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నోరు అదుపులో పెట్టుకోవాలి

ప్రజాశక్తి-కావలి: రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు సోము వీర్రాజును విమర్శించే అర్హత నీకు లేదని, నీ పాపాల చిట్టా నా దగ్గర ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షులు జి. భరత్ కుమార్ హెచ్చరించారు. గురువారం స్థానిక "నమస్కార్ "హోటల్ లో అయన విలేకరుల సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నీవు ఇల్లు కట్టుకున్న స్థలం పట్టా భూమిని కొనుగోలు చేసావు. అయితే నీ ఇంటి చుట్టూ, ఎదురుగా ఉన్న 153అంకణాల స్థలం ప్రభుత్వ శివాయి భూమికాదా? అని ప్రశ్నించారు. నీఇంటి ఆవరణలో ఉన్న ప్రభుత్వ భూమి అని తేలితే ఆ భూమిని నీవు అంబేద్కర్ భవనం కోసం ఇవ్వాలని బీజేపీగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

మాట్లాడుతున్న బ్యాంకు సిఇఒ శంకర్‌బాబు

రికార్డులు పరిశీలన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఏఎస్ పేటలో ఎన్‌డిసిసి బ్యాంక్ నూతన బ్రాంచ్‌ను త్వరలో ఏర్పాటు చేసేందుకు ఓ ప్రయివేటు భవనాన్ని జిల్లా ఎన్‌డిసిసి బ్యాంక్ సిఇఒ సిహెచ్ శంకర్ బాబు పరిశీలించారు. తొలుత రాజవోలు పీఏసీఎస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం నూతన బ్రాంచ్ ఏర్పాటుకు ఏఎస్ పేట బస్టాండ్ లోని ఓ భవనాన్ని పరిశీలించారు. త్వరలో ఏఎస్ పేటలో నూతన బ్రాంచ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సిఇఒ శంకర్ బాబు మాట్లాడుతూ జిల్లాలో నూతన బ్రాంచ్ లు ఏర్పాటు కోసం ప్రతిపాదనలో పంపగా ఐదు బ్రాంచీలు మంజూరైనట్లు తెలిపారు.

నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండలంలోని చిరమన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతోన్న నాడు-నేడు పనులను గురువారం ఎంఇఒ 2డి సాయి ప్రసాద్ పరిశీలించారు. హైస్కూల్‌లో జరుగుతున్న పనులను సందర్శించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

మాట్లాడుతున్న అధికారులు

మండలంలోని అన్ని పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు హెచ్‌ఎంలు చొరవ చూపాలని సూచించారు.కార్యక్రమంలో చిరమన హైస్కూల్ హెచ్‌ఎం సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందనలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండలంలోని పెద్దబ్బీపురం గ్రామంలోని పాఠశాలలో చదువుతున్న దేశి రెడ్డి హరిప్రియ అనే విద్యార్థిని నవోదయ ఫలితాలలో సీటు సాధించడం పై ఆ పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఎటువంటి కోచింగ్ లేకుండా పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతో సీటు సాధించడం జరిగిందని తెలిపారు. హరిప్రియ సైనిక పాఠశాల ఎంట్రన్స్‌లో కూడా 300 మార్కులకు గాను 210 మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు. నవోదయలో సీటు సాధించడం పై పాఠశాల ఉపాధ్యాయులు నెల్లూరు సురేష్, వల్లెం గంగాధర్ రెడ్డిలు విద్యార్థినిని అభినందించారు.

26న సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-సీతారామపురం: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈనెల 26వ తేదీన సోమవారం మండల పరిషత్ అధ్యక్షురాలి ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నామని ఎంపీడీఓ మంచికంటి రంగ సుబ్బరాయుడు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు, అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు. సమావేశంలో తాగునీటి సరఫరా, విద్యా శాఖ, వ్యవసాయ శాఖ, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్, గహనిర్మాణశాఖ, పలు ఇతర సమస్యల పై సమీక్షను నిర్వహిస్తామని తెలిపారు.

మాట్లాడుతున్న లోక్ అదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి

వివాహాల రిజిస్ట్రేషన్ చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-కావలి: సమాజంలో జరుగుతున్న వివాహాలను రిజిస్ట్రేషన్ చేసుకుని రక్షణ పొందాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పాత ఊరు పంచాఘ్నుల వారి వీధిలోని అంగన్‌వాడీ కేంద్రం ఆవరణంలో వివాహ రిజిస్ట్రేషన్ చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాల కొండారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి వివాహాలను రిజిస్ట్రేషన్ చేసుకుని రక్షణ పొందాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళా సంరక్షణ అధికారులు పవని కుమారి, రంగ పవిత్ర, మాట్లాడుతూ మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని చైతన్య పొందాలని కోరారు. కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-సీతారామపురం: సీతారామపురం పంచాయతీలోని అరుంధతీయవాడలో నివసిస్తున్న పిడతల కిషోర్ అనారోగ్యం (డయాల సిస్) కారణంగా చెన్నయ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతు న్నారు. గ్రామస్తులు ఈ విషయాన్ని ఉదయగిరి టిడిపి నాయ కులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ దష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి సీతా రామపురం మండలం ట్రస్ట్ ప్రతినిధుల ద్వారా ఆ కుటుంబాన్ని పరామర్శించి తమ వంతుగా 10వేల రూపాయలు తక్షణ నగదు సహాయం అందించారు. కార్యక్రమంలో సుమన్, తిరుపయ్య, బుజ్జి, కన్నా, కరుణ పాల్గొన్నారు.